తిరుమలలో అక్రమంగా శారదాపీఠం నిర్మాణాలు

చట్ట విరుద్ధ నిర్మాణాలపై ధర్మాసనం ఆగ్రహం

అమరావతి,జనవరి22(సాక్ష్యం): అనుమతులు లేకుండా చేపట్టిన నిర్మాణాలను ఉపేక్షించడానికి వీల్లేదని ఏపీ హైకోర్టు స్పష్టం చేసింది. తిరుమలలోని శారదాపీఠం భవన నిర్మాణం విషయంలో ఉన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. ఆ

భవనం కూల్చివేతకు ఆదేశాలు ఇస్తామని తెలిపింది. తిరుమలలో ప్లాన్‌కు విరుద్ధంగా నిర్మాణాలు ఎలా చేపడతారని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం ప్రశ్నించింది. అనుమతులు లేకుండా నిర్మాణాలు జరిపితే ఏం జరుగుతుందో ఈ కేసు ఒక ఉదాహరణ కావాలని పేర్కొంది. విశాఖ శారదాపీఠం తిరుమలలో అక్రమ నిర్మాణాలను చేపడుతున్నప్పటికీ తితిదే ఎలాంటి చర్యలు తీసుకోలేదని తిరుమల క్షేత్రాల రక్షణ సమితి అధ్యక్షుడు, న్యాయవాది తుమ్మా ఓంకార్ హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. గతంలో ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు.. భవన నిర్మాణ పనులు నిలిపివేయాలని ఆదేశాలిచ్చింది. ఈ పిల్‌పై బుధవారం మరోసారి విచారణ జరిగింది. శారదాపీఠం భవనాన్ని సీజ్ చేస్తూ తితిదే బోర్డు తీర్మానం చేసిందని పిటిషనర్ తరఫు న్యాయవాది పేర్కొన్నారు. బిల్డింగ్ ఎ÷-లాన్ అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు ఎలా చేస్తారని హైకోర్టు ప్రశ్నించింది. నిబంధనలు ఉల్లంఘించి చేపట్టిన నిర్మాణాల కూల్చివేతకు ఆదేశాలిస్తామని పేర్కొంది. కౌంటర్ వేసేందుకు సమయం ఇవ్వాలని శారదాపీఠం తరపు న్యాయవాది అభ్యర్థించగా.. అందుకు అనుమతిస్తూ తదుపరి విచారణను హైకోర్టు వాయిదా వేసింది.

దావోస్‌లో ఒకే వేదికపై ముగ్గురు సిఎంలు

చంద్రబాబు, రేవంత్, ఫడ్నవీస్‌ల కలయిక

దావోస్,జనవరి22(సాక్ష్యం): దావోస్‌లో జరిగిన కంట్రీ స్ట్రాటజిక్ డైలాగ్ సమావేశంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ పాల్గొన్నారు. దేశం ఒక యూనిట్‌గా పెట్టుబడులు రాబట్టేలా కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా 3 రాష్ట్రాల ముఖ్యమంత్రులు..

కంట్రీ స్ట్రాటజిక్ డైలాగ్ సమావేశంలో పాల్గొన్నారు. గ్రీన్ ఎనర్జీ, ఏఐ, రక్షణ రంగంలో పెట్టుబడులకు సంబంధించిన అంశాలు సమావేశంలో చర్చకు వచ్చినట్టు తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దావోస్ లో మూడో రోజు పర్యటిస్తున్నారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో బుధవారం వివిధ రంగాల పారిశ్రామికవేత్తలతో చంద్రబాబు ముఖాముఖి సమావేశాలు నిర్వహించారు. అలాగే యునీలీవర్, దీపీ వరల్డ్ గ్రూపు, పెట్రోలియం నేషనల్ బెర్హాద్ (పెట్రోనాస్), గూగుల్ క్లౌడ్, పెప్సీకో, ఆస్ట్రా జెనెకా సంస్థల అధిపతులు, బిల్ గేట్స్, వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ ప్రతినిధితోనూ సీఎం చంద్రబాబు చర్చలు జరపనున్నారు. తర్వాత దావోస్ సమావేశాల్లో గ్రీన్‌కోతో ఎంవోయూ కుదుర్చుకోనున్నారు. ప్రకృతి వ్యవసాయం, హ్యూమన్ మిషన్ కొలాబ్రేషన్, గ్రీన్ హైడ్రోజన్ ? పునరుత్పాదక విద్యుత్ వంటి అంశాలపై రౌండ్ టేబుల్ సమావేశాలకు చంద్రబాబు హాజరవుతారు. ఈ సందర్భంగా ఏపీలో పెట్టుబడులకు వున్న అవకాశాలను వారికి ముఖ్యమంత్రి వివరించనున్నారు.

కర్నాటకలో రోడ్డు ప్రమాదం

ఐదుగురు కబళించిన మృత్యువు

మృతుల్లో నలుగురు వేదపాఠశాలకు చెందిన విద్యార్థులు

అమరావతి,జనవరి22(సాక్ష్యం): కర్ణాటకలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కర్నూలు జిల్లా మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం వేద పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. వారితో పాటు డ్రైవర్ కూడా మృత్యువు వారిన పడ్డాడు. వీరు ప్రయాణిస్తున్న కారు కర్ణాటక లోని రాయచూరు జిల్లా సిందనూరు సమీపంలో టైరు పేలి పల్టీలు కొట్టింది. దీంతో సుజయింద్ర, అభిలాష, హైవదన, డ్రైవర్ శివ అక్కడికక్కడే మృతి చెందారు. గాయపడిన ఐదుగురిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. కర్ణాటక లోని కొప్పళ జిల్లా అనేగొంది శ్రీ రఘునందనతీర్థ ఆరాధనోత్సవాలు ఈ రోజు ఉదయం 10 గంటలకు ఆరాధన ఉండడంతో రాత్రి మంత్రాలయం నుంచి తుఫాన్ వాహనం లో డ్రైవర్ తో 11 మంది బయలుదేరారు. కర్ణాటక లోని రాయచూరు జిల్లా సిందనూరు సమీపంలో తుఫాన్ వాహనం టైరు పేలి రోడ్డు పై పల్టీలు కొట్టడంతో ఈ ఘటన జరిగింది. మృతులంతా మంత్రాలయం కు చెందిన వారిగా గుర్తించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు. కాగా కర్ణాటకలోనే మరో ఘోర ప్రమాదం జరిగింది. ఉత్తర కన్నడ జిల్లా యల్లాపూర్ తాలుకాలోని గుల్లాపుర ఘట్ట జాతీయ రహదారిపై కూరగాయల లోడుతో వెళుతోన్న లారీ బోల్తా పడింది. దీంతో 10 మంది అక్కడికక్కడే మృతి చెందారు. సావనూర్ నుంచి యల్లాపూర్ వెళుతుండగా ట్రక్కు 50 మీటర్ల లోయలో పడిపోవడంతో ఈ ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ఘటనలో గాయపడిన 10 మందిని సమీపంలోని హుబ్బళ్లి కిమ్స్ ఆస్పత్రికి తరలించారు.

వైజాగ్, తిరుపతి నగరాల్లో డాటా సెంటర్లు

కమర్షియల్ సెంటర్ల ఏర్పాటుకు అనుకూలం

పారిశ్రామిక క్లస్టర్లలో మౌలిక సదుపాయాలకు కృషి

టెమాసెక్ హోల్డింగ్స్ ఇనిషియేటివ్ హెడ్ రవి లాంబాతో లోకేశ్ చర్చలు

దావోస్,జనవరి22(సాక్ష్యం): దావోస్ పర్యటనలో ఉన్న మంత్రి నారా లోకేష్ వరుసగా వివిధ సంస్థల ప్రతినిధులతో సమావేశం అవుతున్నారు.. రాష్ట్రంలో ఉన్న అవకాశాలు.. పెట్టుబడులకు ఉన్న అనుకూల పరిస్థితులను వివరిస్తూ.. పెట్టుబడులతో రండి అని ఆహ్వానిస్తున్నారు.. తాజాగా, టెమాసెక్ హోల్డింగ్స్ భారత స్టాటజిక్ ఇనిషియేటివ్ హెడ్ రవి లాంబాతో సమావేశం అయ్యారు. శరగవేగంగా అభివృద్ధి చెందుతున్న ఏపీలో టెమాసెక్ గ్రూపు అనుబంధ సంస్థ క్యాపిటా ల్యాండ్ ద్వారా ఇండస్ట్రియల్ పార్కులు, డాటా సెంటర్లలో పెట్టుబడులు పెట్టాలని కోరారు.. విశాఖ, తిరుపతిలో కమర్షియల్ స్పేస్ ఏర్పాటు చేయడంతో పాటు, పారిశ్రామిక క్లస్టర్లలో ఆర్ఈఐటీ విధానంలో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. సెంబ్ కార్ప్‌తో కలిసి రెన్యువబుల్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని కోరారు. విశాఖ, తిరుపతిలో సెమాటెక్ టెలీమిడియా ద్వారా డేటా సెంటర్లు, డేటా సెంటర్ పార్కుల ఏర్పాటుకు సహకరించాలన్నారు. ఏపీ ఇండస్ట్రియల్ క్లస్టర్‌లలో ఆర్ఇఐటి మోడల్‌లో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయమన్నారు.. వైజాగ్, తిరుపతి నగరాల్లో కమర్షియల్ స్పేస్ ఏర్పాటు చేయాలని లోకేష్ కోరారు.. అనుబంధ సంస్థ సెంబ్ కార్ప్ తో కలసి రెన్యువబుల్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ రంగాల్లో పెట్టుబడులు పెట్టమని మంత్రి లోకేష్ ఆహ్వానించారు.. విశాఖ, తిరుపతిలో సెమా టెక్ టెలీమిడియా ద్వారా డేటా సెంటర్లు, డాటా సెంటర్ పార్కుల ఏర్పాటుకు సహకరించమని కోరారు.. ఏపీలో మూడు అతిపెద్ద ఇండస్ట్రియల్ కారిడార్లు, 20 ఇండస్ట్రియల్ క్లస్టర్లు ఉన్నాయని.. పవర్ ట్రాన్స్ మిషన్‌ను బలోపేతం చేయడం, గ్రిడ్ స్థిరత్వాన్ని మెరుగుపర్చడం, బ్యాకప్ కోసం సెంబ్ కార్ప్ ఇండియా ద్వారా పెట్టుబడులు పెట్టాలని కోరారు.. ఇక, రాబోయే మూడేళ్లలో భారత ÷నాన్షియల్ సర్వీసెస్, హెల్త్ కేర్ రంగాల్లో 10 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టాలని భావిస్తున్నామన్నారు టెమాసిక్ హోల్డింగ్ హెడ్ లాంబా.. 2028 నాటికి క్యాపిటా ల్యాండ్ ద్వారా భారత రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడులను రెట్టింపు చేయాలని అనుకుంటున్నాం అనుగుణంగా నవీన ఆవిష్కరణలు జరగాలని మంత్రి లోకేశ్ అన్నారు. దావోస్‌లో విద్యారంగ గవర్నర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. 'ఏఐ శిక్షణకు మద్దతు, శిక్షణ పొందిన వర్క్‌ఫోర్స్‌ను

రూపొందించడానికి, ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు 3 ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను స్థాపించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందుకోసం 2024-25 మధ్యంతర బ్జడెట్‌లో రూ. 255 కోట్లు కేటాయించాం. పోటీతత్వాన్ని పెంచేందుకు స్టెమ్ , ఏఐ విద్యపై దృష్టి సారించాం. 2047 నాటికి 95 శాతం నైపుణ్యం కలిగిన శ్రామికశక్తిని తయారు చేయాలని ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా పెట్టుకుంది. విస్తృత ఉపాధి కల్పన, సౌకర్యవంతమైన వర్క్‌ఫోర్స్ మోడల్‌తో నిరంతర అప్‌స్కిల్లింగ్ కార్యక్రమాలు ఏర్పాటు చేసి రాష్ట్రాన్ని గ్లోబల్ టాలెంట్ హబ్‌గా తీర్చిదిద్దాలనే లక్ష్యాన్ని నిర్దేశిరచుకున్నాం' అని లోకేశ్ వివరించారు.

హెచ్‌వీడీసీ తరహా అధునాతన సాంకేతికత

వేస్ట్ ఎనర్జీ ప్లాంట్‌ల ఏర్పాటుకు సహకరించండి

హిటాచీ ఇండియా ఎండీ భరత్ కౌశల్‌తో లోకేశ్ భేటీ



దావోస్,జనవరి22(సాక్ష్యం): దావోస్‌లో ఏపీ బృందం పర్యటన కొనసాగుతోంది. హిటాచీ ఇండియా ఎండీ భరత్ కౌశల్‌తో ఏపీ మంత్రి నారా లోకేశ్ భేటీ అయ్యారు. సమర్థమైన పవర్ ట్రాన్స్ మిషన్ కోసం రాష్ట్రంలో హెచ్‌వీడీసీ తరహా అధునాతన సాంకేతికతను అమలు చేసేందుకు సహకరించాలని కోరారు. ఈ మేరకు లోకేశ్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. 'రాష్ట్రంలో 3 వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌ల కడప, అనంతపురం, తాడేపల్లిగూడెం ఏర్పాటుకు సంబంధించి గత ప్రణాళికలను మళ్లీ పరిశీలించి వాటిని గ్రౌండింగ్ చేసే కార్యక్రమాలను వేగవంతం చేయాలని భరత్ కౌశల్‌ను విజ్ఞప్తి చేశాను. కంపెనీ సహచరులతో చర్చించి ఎ÷-లాంట్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. రియల్ టైమ్ డేటా అనలిటిక్స్ ద్వారా పబ్లిక్ సర్వీస్ డెలివరీని మెరుగుపరిచే సిస్టమ్‌లను హిటాచీ అభివృద్ధి చేస్తోందని భరత్ కౌశల్ వివరించారు' అని లోకేశ్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను హెల్త్‌కేర్ టెక్నాలజీ హబ్‌గా మార్చేందుకు సహకారం అందించాలని డబ్ల్యూఈఎఫ్ హెల్త్‌కేర్ హెడ్ శ్యామ్ బిషన్‌ను మంత్రి నారా లోకేశ్ కోరారు. దావోస్‌లో శ్యామ్ బిషన్‌తో ఆయన భేటీ అయ్యారు. స్వర్ణాంధ్ర-2047 లక్ష్యాలను సాధించేందుకు రాష్ట్రానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రపంచస్థాయి ఆరోగ్య ప్రమాణాలకు అవసరమైన శిక్షణా కార్యక్రమాలు చేపట్టేందుకు మద్దతునివ్వాలని కోరారు. భారత్‌లో 'మెడిసిన్ ఫ్రం ద స్కై' కార్యక్రమాన్ని చేపట్టాలని భావిస్తున్నట్లు శ్యామ్ బిషన్ తెలపగా.. ఆంధ్రప్రదేశ్‌లో ఆ సేవలను ప్రారంభించాలని లోకేశ్ విజ్ఞప్తి చేశారు. ఆరోగ్య సంరక్షణ రంగంలో ఏఐ, ఇతర అభివృద్ధి చెందుతున్న సాంకేతికతను వినియోగించాలని యోచిస్తున్నట్లు శ్యామ్ బిషన్ వెల్లడించారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామన్నారు.వరల్డ్ ట్రేడ్ సెంటర్స్ అసోసియేషన్ ఫైరన్ జూన్ డ్రూతో లోకేశ్ సమావేశమయ్యారు. ఏపీలో ట్రేడ్ హబ్ ఏర్పాటు చేయాలని.. విశాఖపట్నం, విజయవాడ, తిరుపతిలో వరల్డ్ ట్రేడ్ సెంటర్లు నెలకొల్పాలని కోరారు. చిన్న తరహా పరిశ్రమలకు గ్లోబల్ మార్కెట్ యాక్సెస్‌కు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

భారత్‌లో 13 డబ్ల్యూటీసీ సెంటర్లు పనిచేస్తుండగా 7 నిర్మాణంలో ఉన్నాయని జూన్ డ్రూ తెలిపారు. మరో 9 చోట్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు ఉన్నాయన్నారు. ఇండియా బెస్ట్ ట్రేడ్ హబ్‌లను ప్రాంతీయ మార్కెట్లకు అనుసంధానించే యోచనలో ఉన్నట్లు వివరించారు. ఏపీలో వరల్డ్ ట్రేడ్ సెంటర్ల ఏర్పాటు అంశాన్ని పరిశీలిస్తామని జూన్ డ్రూ తెలిపారు.

ఏపీ మాజీ మంత్రిపై కేసు నమోదు

అమరావతి,జనవరి22(సాక్ష్యం): ఏపీ మాజీ మంత్రి, వైసీపీ నేత కాకాణి గోవర్ధన్ రెడ్డిపై కేసు నమోదైంది. కావలి ప్రభుత్వ ఆసుపత్రిలో పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చేశారని కావలి వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు రావడంతో కాకాణిపై కేసు నమోదు చేశారు. కొన్ని రోజుల కిందట బోగోలు మండలం కోళ్లదిన్నెలో మాజీ మంత్రి కాకాణి అనుచిత వ్యాఖ్యలు చేశారని ప్రసన్న ఫిర్యాదు చేశారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ICICI Home Finance | కార్పొరేట్ ఆఫీస్: ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ICICI HFC టవర్, అంధేరి - కుర్లా రోడ్, అంధేరి (ఈస్ట్), ముంబై- 400059, ఇండియా
బ్రాంచ్ ఆఫీస్: సుప్రియల టవర్స్, మొదటి అంతస్తు, డి. నం. 5-37-155, 4/15 బ్రాడీపేట్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002
[రూల్ 8(6)కి సంబంధించిన నిబంధనను చూడండి]
స్థిరాస్తుల విక్రయానికి నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002రూల్ 8(6)తో చదవబడిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 అనుసరించి స్థిరాస్తుల విక్రయం కోసం ఇ-వేలం విక్రయ ప్రకటన.
దిగువ వివరించిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖాగా/ఛార్జ్ చేయబడిందని సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కి దీని ద్వారా నోటీసు ఇవ్వబడింది, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకోవడం జరిగింది, ఇవ్వబడిన సంక్షిప్త వివరాల ప్రకారం, "ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "ఏదయితే ఉందో అది" అనే వాటిపై విక్రయించబడతాయి.

క్ర. సం.	రుణగ్రహీత(లు)/ సహ రుణగ్రహీతలు/ హామీదారుల/ చట్టపరమైన వారసుల పేరు లోన్ అకౌంట్ నం.	సెక్యూర్డ్ అసెట్(లు)కు తెలిసినంతవరకు ఎన్‌కంబ్రెన్స్, ఇంకా ఏవైనా	మొత్తం బకాయి	రిజర్వ్ ధర / ఎర్నెస్ట్ మని డిపాజిట్	ప్రాపర్టీ తనిఖీ తేదీ మరియు సమయం	వేలం తేదీ & సమయం	వేలం తేదీకి ఒక రోజు ముందు	SARFAESI స్టేజి
(ఎ)	(బి)	(సి)	(డి)	(ఇ)	(ఎఫ్)	(జి)	(హెచ్)	(ఐ)
1.	అంకం రామచంద్ర రావు (రుణగ్రహీత) జిడుగు శ్రీ లక్ష్మి (సహ రుణగ్రహీతలు) జిడుగు చిన కోటేశ్వరరావు (సహ రుణగ్రహీతలు) లోన్ అకౌంట్ నం. LHGTR00001465100	డోర్ నం. 20-36-23, అసెస్‌మెంట్ నం. 1028008389, ఆర్ ఎస్ నం. 696, టి.ఎస్ నం. 503, బ్లాక్ నం. 13, వార్డ్ నం.7, తెనాలి మున్సిపల్ ఏరియా, తెనాలి సబ్ డివిజ్, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్	రూ. 66,76,413/- జనవరి 06, 2025	రూ. 41,48,100/- / రూ. 4,14,810/-	ఫిబ్రవరి 18, 2025 ఉ॥ 11:00 గంటలు మ॥ 03:00 గంటలు	ఫిబ్రవరి 25, 2025 మ॥ 02:00 గంటలు మ॥ 03:00 గంటలు	ఫిబ్రవరి 24, 2025 సా॥ 05:00 గంటల లోపు	భౌతిక స్వాధీనం

ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ మవెక్స్ నెట్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ (URL Link-https://assets.matexauctions.com)లో నిర్వహించబడుతుంది. తనఖాదారులు/ నోటీసుకు ఫిబ్రవరి 24, 2025 సాయంత్రం 05:00 గంటలలోపు వరకు తదుపరి వడ్డీతో మొత్తం బకాయిలు చెల్లించడానికి చివరి అవకాశం ఇవ్వబడింది. లేనట్లయితే ఈ సెక్యూర్డ్ అసెట్స్ పై షెడ్యూల్ ప్రకారం విక్రయించబడతాయి.
కాబోయే బిడ్డర్(లు) అర్హికల్ పైన పేర్కొన్న ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ బ్రాంచ్ ఆఫీస్ అడ్రస్‌లో ఫిబ్రవరి 24, 2025 సాయి 4:00 గంటలలోపు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) RTGS/డిమాండ్ డ్రాఫ్ట్ (DD) (కాలమ్ (ఇ) ని చూడండి) సమర్పించాలి. కాబోయే బిడ్డర్(లు) తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ ఫారమ్ & బిడ్ నిబంధనలు మరియు షరతుల ఫారమ్ యొక్క సంతకం కాపీని కూడా అర్హికల్ పైన పేర్కొన్న ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ బ్రాంచ్ ఆఫీస్ చిరునామాలో ఫిబ్రవరి 24, 2025న సాయంత్రం 05:00 గంటలలోపు సమర్పించాలి. ఆర్హికల్ పైన పేర్కొన్న బ్రాంచ్ ఆఫీస్ అడ్రస్‌లో చెల్లించవలసిన "ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్. - వేలం"కు అనుకూలంగా జాతీయ/షెడ్యూల్డ్ బ్యాంక్ నుండి ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ డిమాండ్ డ్రాఫ్ట్ (DD) ఉండాలి.
తనిఖీ, వేలం లేదా బెండర్ల సమర్పణ యొక్క నిబంధనలు మరియు షరతులకు సంబంధించి ఏవైనా మరిన్ని వివరణల కోసం, దయచేసి ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌ని 9920807300లో సంప్రదించండి.
అధీకృత అధికారికి ఇతర కారణాలను అందించకుండా ఏదైనా లేదా అన్ని బిడ్‌లను తిరస్కరించే హక్కు ఉంది. విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి https://www.icicihfc.comని సందర్శించండి.
తేదీ : జనవరి 23, 2025
ప్రదేశం : గుంటూరు
అధీకృత అధికారి, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
CIN Number:- U65922MH1999PLC120106

ICICI Home Finance | కార్పొరేట్ ఆఫీస్: ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ICICI HFC టవర్, అంధేరి - కుర్లా రోడ్, అంధేరి (ఈస్ట్), ముంబై- 400059, ఇండియా
బ్రాంచ్ ఆఫీస్: 54-20-1B, యూనిట్ నం. 4, 3వ అంతస్తు, సూర్య ప్రకాష్ స్క్వేర్, గురునానక్ కాలనీ, రెవెన్యూ వార్డ్ నం. 2, విజయవాడ, ఆంధ్రప్రదేశ్- 520007
బ్రాంచ్ ఆఫీస్: ICICI HFC, డాక్టర్ ఎన్. వి. రమేష్ కాంప్లెక్స్, 13-1, 54, మెయిన్ రోడ్, కాకినాడ, ఆంధ్రప్రదేశ్- 533001
బ్రాంచ్ ఆఫీస్: సుప్రియ టవర్స్, 1వ అంతస్తు, డి. నం. 5-37-155, 4/15 బ్రాడీపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్- 522002
ప్రైవేట్ ఒప్పందం ద్వారా స్థిరాస్తుల అమ్మకానికి నోటీసు

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)r/w రూల్ 9 (1)తో చదవబడిన సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 కింద ప్రైవేట్ ఒప్పందం ద్వారా స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకపు నోటీసు
క్రింద పేర్కొన్న తనఖా పెట్టిన ఆస్తి అమ్మకం కోసం ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (ICICI HFC) అనేక ఇ-వేలాలను నిర్వహించింది, అయితే, ఆటువంటి ఇ-వేలాలన్నీ విఫలమయ్యాయి. ఇప్పుడు, అసక్తిగల కొనుగోలుదారు రిజర్వ్ ధర (దయచేసి క్రింద పట్టిక చూడండి)కు కొనుగోలు చేయడానికి ఆపరతో ICICI HFCని సంప్రదించారు . ICICI హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకున్న సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా పెట్టిన/ఛార్జ్ చేయబడిన క్రింద వివరించిన స్థిరాస్తిని, క్రింద ఇవ్వబడిన సంక్షిప్త వివరాల ప్రకారం ప్రైవేట్ ఒప్పందం ద్వారా "ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "ఏదయితే ఉందో అది" అనే వాటిపై విక్రయించబడతాయని ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కి నోటీసు ఇవ్వబడింది

క్ర. సం.	రుణగ్రహీత(లు)/ సహ రుణగ్రహీతలు/ హామీదారుల/ చట్టపరమైన వారసుల పేరు లోన్ అకౌంట్ నం.	సెక్యూర్డ్ అసెట్(లు)కు తెలిసినంతవరకు ఎన్‌కంబ్రెన్స్, ఇంకా ఏవైనా	మొత్తం బకాయి	రిజర్వ్ ధర / ఎర్నెస్ట్ మని డిపాజిట్	ప్రాపర్టీ తనిఖీ తేదీ మరియు సమయం	వేలం తేదీ & సమయం	వేలం తేదీకి ఒక రోజు ముందు	SARFAESI స్టేజి
(ఎ)	(బి)	(సి)	(డి)	(ఇ)	(ఎఫ్)	(జి)	(హెచ్)	(ఐ)
1.	గంజికుంట కోదండ రామాంజనేయులు (రుణగ్రహీత) గంజికుంట శ్రీనివాసరావు (సహ-రుణగ్రహీత) లోన్ అకౌంట్ నం. LHVJW00001482328	R S నం. 413/A, పాత Asst. నం. 605599, కొత్త Asst. నం. 1073195211, పాత డోర్ నం. 53-1-50, కొత్త డోర్ నం. 53-1-50/1, విజయ నగర్ కాలనీ గుణదల, విజయవాడ, NRT జిల్లా, ఆంధ్రప్రదేశ్.	రూ. 45,88,253/- జనవరి 06, 2025	రూ. 30,00,000/- / రూ. 3,00,000/-	జనవరి 31, 2025 ఉ॥ 11:00 గంటలు మ॥ 03:00 గంటలు	ఫిబ్రవరి 07, 2025 మ॥ 02:00 గంటలు మ॥ 03:00 గంటలు	ఫిబ్రవరి 06, 2025 సా॥ 05:00 గంటల లోపు	భౌతిక స్వాధీనం
2.	ద్యుమణి శ్రీ గిరినాథ్ పులిగడ్డ (రుణగ్రహీత) జయ లక్ష్మి (సహ-రుణగ్రహీత) లోన్ అకౌంట్ నం. LHKKN00001250352	డి. నెం. 3-402/3 దగ్గర S. నెం. 44/2, DTCP హైదరాబాద్, L.P. నం. 155/89, ప్లాట్ నెం. 3, సర్పవరం గ్రామం మరియు గ్రామపంచాయతీ, కాకినాడ రూరల్ మండలం, తూర్పు గోదావరి జిల్లా, పిన్‌కోడ్- 533005.	రూ. 49,64,883/- జనవరి 06, 2025	రూ. 16,00,000/- / రూ. 1,60,000/-	జనవరి 31, 2025 ఉ॥ 11:00 గంటలు మ॥ 03:00 గంటలు	ఫిబ్రవరి 07, 2025 మ॥ 02:00 గంటలు మ॥ 03:00 గంటలు	ఫిబ్రవరి 06, 2025 సా॥ 05:00 గంటల లోపు	భౌతిక స్వాధీనం
3.	పల్లపోతు గౌరీశంకర్ (రుణగ్రహీత) పల్లపోతు సువర్చల, (సహ-రుణగ్రహీత) పల్లపోతు శ్రీ రామ సాయి (సహ-రుణగ్రహీత) లోన్ అకౌంట్ నం. LHGTR00001420826	తాడికొండ గ్రామపంచాయతీలోని డి.నెం. 361/1, బ్లాక్ నెం. 13, డోర్ నెం. 14, తాడికొండ రెవెన్యూ గ్రామం, తాడికొండ మండలం, గుంటూరు రిజిస్ట్రేషన్ జిల్లా పద్ద ఉన్న ఇల్లు.	రూ. 65,00,326/- జనవరి 06, 2025	రూ. 19,00,000/- / రూ. 1,90,000/-	జనవరి 31, 2025 ఉ॥ 11:00 గంటలు మ॥ 03:00 గంటలు	ఫిబ్రవరి 07, 2025 మ॥ 02:00 గంటలు మ॥ 03:00 గంటలు	ఫిబ్రవరి 06, 2025 సా॥ 05:00 గంటల లోపు	భౌతిక స్వాధీనం

ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ మవెక్స్ నెట్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ (URL Link-https://assets.matexauctions.com)లో నిర్వహించబడుతుంది. కాబోయే బిడ్డర్(లు) అర్హికల్ పైన పేర్కొన్న ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ బ్రాంచ్ ఆఫీస్ అడ్రస్‌లో ఫిబ్రవరి 06, 2025 సా॥ 4:00 గంటలలోపు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) RTGS/డిమాండ్ డ్రాఫ్ట్ (DD) (కాలమ్ (ఇ) ని చూడండి) సమర్పించాలి. కాబోయే బిడ్డర్(లు) తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ ఫారమ్ & బిడ్ నిబంధనలు మరియు షరతుల ఫారమ్ యొక్క సంతకం కాపీని కూడా అర్హికల్ పైన పేర్కొన్న ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ బ్రాంచ్ ఆఫీస్ చిరునామాలో ఫిబ్రవరి 06, 2025న సాయంత్రం 05:00 గంటలలోపు సమర్పించాలి. ఆర్హికల్ పైన పేర్కొన్న బ్రాంచ్ ఆఫీస్ అడ్రస్‌లో చెల్లించవలసిన "ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్. - వేలం"కు అనుకూలంగా జాతీయ/షెడ్యూల్డ్ బ్యాంక్ న